


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
బుధవారము
13-11-2025
పేజీలు: 02

# టెర్రరిస్ట్ సయ్యద్ నివాసంలో గుజరాత్ పోలీసుల సోదాలు

ఉగ్రవాద ఆరోపణలతో గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్టు చేసిన హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ ఇంట్లో అర్ధరాత్రి సోదాలు జరిగాయి. రాజేంద్రనగర్ ఫోర్త్ వ్యూ కాలనీలోని సయ్యద్ నివాసంలో గుజరాత్ ఏటీఎస్ పోలీసులు తనిఖీలు జరిపారు. సయ్యద్ సోదరుడు ఓమర్ ఫారుఖీకి నోటీసులు ఇచ్చి మరీ పోలీసులు సెర్చ్ నిర్వహించారు. ఈ సోదాల్లో మూడు రకాల లిక్విడ్‌తో పాటు కంప్యూటర్, పలు రకాల బుక్స్, ఆయిల్ తయారు చేసే మిషన్ సహా పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల బృందం సోదాల్లో పాల్గొన్నాయి.సోదాలపై టెర్రరిస్ట్ బ్రదర్ ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్‌లోనీ తమ ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి గుజరాత్ ఏటీఎస్ పోలీస్ సోదాలు జరిపారని.. ప్రస్తుతం తమ ఇంట్లో ఎలాంటి సోదాలు జరగలేవని చెప్పారు. తమ ఇంట్లో మరోసారి గుజరాత్ పోలీసులు సోదాలు జరుపుతున్నారన్నది అవాస్తవమని చెప్పకొచ్చారు. మంగళవారం అర్ధరాత్రి సోదాల్లో అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల బృందం గంటన్నర పాటు సోదాలు జరిపినట్లు వివరించారు. మూడు రకాల లిక్విడ్ తో పాటు కంప్యూటర్, పలు రకాల బుక్స్, ఆయిల్ తయారు చేసే మిషన్ సహా పలు డాక్యుమెంట్లు సీజ్ చేశారన్నారు. తనకు నోటీసులు అందజేసి సెర్చ్ నిర్వహించారని.. సామాగ్రి సీజ్ చేసి గుజరాత్‌కు



వెళ్లిపోయారని తెలిపారు. రాజేంద్రనగర్‌లోని పిల్లర్ నెంబర్ 122 వద్ద తమ బ్రదర్ మొహియొద్దీన్ హోటల్ గెలాక్సీలో షవర్మ బిజినెస్ చేసినట్లు చెప్పారు. అక్కడ కూడా మంగళవారం అర్ధరాత్రి ఏటీఎస్ పోలీసులు సోదాలు జరిపారన్నారు. తన బ్రదర్ టెక్నాలజీ ఏం వాడుతున్నాడు, సోషల్ మీడియాలో యాక్టివ్ ఉన్నాడా ? లేడా ? అనే విషయం తమకు తెలియదని ఒమర్ ఫారూఖీ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ జయంతి నాడు
# డబుల్ ధమాకా

తెలంగాణలో మహిళా సంక్షేమం, చేనేత రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షలకు పైగా మహా మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు చీరలు పంపిణీ చేయనున్నారు.

బతుకమ్మ స్థానంలో ఇందిరమ్మ

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన బతుకమ్మ చీరలు పథకానికి బదులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇందిరమ్మ చీరలు పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద ప్రతి మహిళకి రెండు చీరలు ఉచితంగా అందజేస్తారు. గత ఏడాది ఆగస్టు 7న జరిగిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ ఏడాది ఒక్కో చీరకు ప్రభుత్వం రూ.480 కేటాయించింది. ఇది గతంలో బతుకమ్మ చీరల పథకానికి ఖర్చు చేసిన రూ.350 కంటే ఎక్కువ కావడం గమనార్హం.




వాయిదాకు కారణాలు

ఈ చీరల పంపిణీని మొదట అక్టోబర్‌లో బతుకమ్మ, దసరా పండుగల సమయంలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌లు జారీ చేయడం, ఆ వెంటనే హైకోర్టు రిజర్వేషన్లను నిలిపివేయడంతో ఎన్నికలు రద్దవడం వంటి పరిణామాల కారణంగా పంపిణీ వాయిదా పడింది. ఆ తర్వాత జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదలవడంతో పార్టీలన్నీ దీనిపైనే ఫోకస్ పెట్టాయి. ఈ అడ్డంకులన్నీ తొలగిపోవడంతో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పంపిణీని చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది.

పంపిణీ.. లబ్ధిదారులు

ఇందిరమ్మ చీరల పథకం కింద.. గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ద్వారా జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో చీరలు పంపిణీ జరుగుతంది. గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 4.35 లక్షల SHG బృందాలు, పట్టణ ప్రాంతాల్లో దాదాపు 1.70 లక్షల SHG బృందాలు ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో 64.69 లక్షల మంది మహిళా లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. పంపిణీ సజావుగా జరిగేందుకు అవసరమైన స్టాక్‌ను ప్రభుత్వం ఇప్పటికే అన్ని జిల్లాల్లోని గోడౌన్స్‌కు తరలించింది.



## అమెరికాలో ముగిసిన షట్‌డౌన్.. ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం

అగ్రరాజ్యం అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌కు తెరపడింది. అమెరికా చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్‌కు ముగింపు పలికేందుకు ప్రభుత్వ ఫండింగ్ బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి సంతకం చేశారు. అంతకు ముందు రిపబ్లికన్ నేతృత్వంలోని ప్రతినిధుల సభలో 222-209 తేడాతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే బిల్లుపై అధ్యక్షుడు సంతకం చేశారు. దీంతో 43 రోజుల పాటూ సుదీర్ఘంగా సాగిన ప్రభుత్వ షట్‌డౌన్‌కు ముగింపు పడినట్లైంది. మూడు రోజుల క్రితమే ఈ బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించింది. అమెరికా కాలమానం ప్రకారం సెప్టెంబర్ 30, అర్ధరాత్రి (11:59 నిమిషాలు) వరకు ఆ బిల్లు క్లియరెన్స్ కోసం ఎదురుచూశారు. కానీ డెమోక్రాట్లు తగ్గకపోవడంతో.. ట్రంప్ సర్కారు షట్‌డౌన్ ప్రకటించింది. సేనేట్‌లో రిపబ్లికన్లకు కంట్రోల్ ఉన్నా.. బిల్లును పాస్ చేయించుకోలేకపోయారు. ఫండింగ్ బిల్లు సేనేట్‌లో పాస్ కాకపోవడం వల్ల నిరవధికంగా ప్రభుత్వ షట్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు వైట్‌హౌజ్ పేర్కొన్నది. దాదాపు 43 రోజుల పాటూ షట్‌డౌన్ కొనసాగింది. అమెరికా చరిత్రలో అత్యధిక కాలం కొనసాగిన 'షట్‌డౌన్'గా రికార్డు సృష్టించింది. ఈ షట్‌డౌన్ కారణంగా భారీగా నష్టం వాటిల్లింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి.




## వైఎస్సార్ సీపీ నేత అంబటి రాంబాబుపై కేసు

మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత అంబటి రాంబాబుపై పోలీస్ కేసు నమోదు అయింది. అంబటి రాంబాబుతో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నేతలపై కూడా కేసు నమోదు అయింది. పోలీసులను బెదిరించారని, విధులకు ఆటంకం కలిగించారని పేర్కొంటూ BNS 188, 126(2), 851(8), 188(2), రెడ్ విత్ 190 సెక్షన్ల కింద కేసు ఫైల్ అయింది. అనుమతులు లేకుండా ప్రదర్శన నిర్వహించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారని అధికారులు చర్యలకు సిద్ధం అయ్యారు. నిన్న (బుధవారం) వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా 'ప్రజాపోరు' నిరసన ర్యాలీలు చేపట్టింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నిరసన ర్యాలీలు నిర్వహించాయి. అయితే, ఆ ర్యాలీలకు పోలీసులనుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. దీంతో ప్రభుత్వ నిబంధనలని అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## ఏపీకి మరో భారీ పెట్టుబడిపై మంత్రి లోకేష్ సంచలన ట్వీట్



ఏపీకి మరో భారీ పెట్టుబడిపై మంత్రి నారా లోకేష్ సంచలన ట్వీట్ చేశారు. ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ ..జగన్ హయాంలో రాష్ట్రం నుండి వెళ్ళిపోయిన ఒక ప్రముఖ పరిశ్రమ ఇప్పుడు తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు రాబోతోందని వెల్లడించారు. 2019లో ఒక కంపెనీ కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిందన్న మంత్రి లోకేష్.. అదే కంపెనీ తుఫాన్ మదిరిగా మళ్లీ ఏపీకి రాబోతోందని పేర్కొన్నారు.కాగా, నేడు విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. సీఎం చంద్రబాబు సమక్షంలో నేడు పలు కీలక ఒప్పందాలు జరగనున్నాయి. పెట్టుబడిదారులతో చంద్రబాబు, లోకేష్ సమావేశం కానున్నారు. పలు అభివృద్ధి పనులకు లోకేష్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇండియా-యూరప్ బిజినెస్ భేటీలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు.. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చించనున్నారు.



## రొమాంటిక్ రకుల్

బీచ్ లుక్ & రకుల్ ప్రీత్ సింగ్... కిల్లర్ కాంబినేషన్ అని చెప్పాలి. రామ్ చరణ్ 'బ్రూస్ లీ' సినిమాలో 'పరేషానురా...' పాటలో ఆవిడ ఎంత అందంగా కనిపించారో చూశాం. ఇప్పుడు మరోసారి అటువంటి బీచ్ లుక్ ఫోటోలు షేర్ చేశారు రకుల్. రకుల్ నటించిన లేటెస్ట్ బాలీవుడ్ సినిమా 'దే దే ప్యార్ దే 2'. నవంబర్ 14న రిలీజ్ అవుతోంది. ఆ సినిమా కోసం బీచ్ లుక్ లో సందడి చేశారు రకుల్.'దే దే ప్యార్ దే 2' పెద్ద హిట్. అందులో రకుల్, అజయ్ దేవగణ్ మధ్య సీన్స్ చాలా వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఆ మూవీకి సీక్వెల్ తీశారు. ఇది కొత్త కథ. ఇందులో ఆయేషా పాత్రలో రకుల్ నటించారు.





## సివిల్స్ మెయిన్స్ ఫలితాలు విడుదల

సివిల్ సర్వీసెస్(మెయిన్స్) ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తంగా 2,736 మంది అభ్యర్థుల జాబితాను యూపీఎస్సీ విడుదల చేసింది. వీరంతా పర్సనాలిటీ టెస్ట్(ఇంటర్వ్యూ)కు ఎంపికైనట్టు యూపీఎస్సీ తెలిపింది. ఆగస్టు 22 నుంచి 31 వరకు జాతీయంగా ఈ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థుల పేర్లు, హాల్‌టికెట్ నంబర్లను యూపీపీఎస్సీ బుధవారం వెబ్‌సైట్‌లో విడుదల చేసింది. డిసెంబర్‌లో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన 150 మంది అభ్యర్థులు ఉంటారని పోటీ పరీక్షల శిక్షకురాలు బాలలత తెలిపారు. ఈ ఫలితాల్లో సింగరేణి సంస్థ ద్వారా అందిస్తున్న రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం లబ్ధిదారులు 43 మంది ఎంపికయ్యారు. ఈ ఏడాది ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 202 మంది తెలంగాణ అభ్యర్థులకు తలా రూ. లక్ష చొప్పన సింగరేణి ఆర్థిక సహాయం చేసింది. వీరిలో 43 మంది ఎంపికకావడం గర్వకారణమని సంస్థ సీఎండీ బలరాం నాయక్ పేర్కొన్నారు. నిరుడు 140 మంది ప్రిలిమ్స్‌కు అర్హత సాధించగా, 20 మంది మెయిన్స్‌కు ఎంపికయ్యారని తెలిపారు. తాజాగా మెయిన్స్‌కు ఎంపికైన వారికి తలా రూ. లక్ష ఆర్థిక సహాయం చేస్తామని బలరాం వెల్లడించారు. రాష్ట్రంలోని సీనియర్ ఐఏఎస్ అధికారులతో మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు ఢిల్లీలో వసతి కల్పిస్తామని పేర్కొన్నారు.



## కౌర్‌కు నిరాశ

ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత రైఫిల్ షూటర్, వరల్డ్ నంబర్-2 సిఫ్ట్ కౌర్ సమ్రకు అనూహ్య షాక్ తగిలింది. ఈ టోర్నీ మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ ఈవెంట్‌లో ఆమె 48వ స్థానంలో నిలిచి నిరాశపరిచింది. భారత్‌కు తప్పకుండా పతకం తీసుకొస్తుందనుకున్న కౌర్.. మూడు పొజిషన్లలో ఒక్కదాన్లోనూ రాణించలేకపోయింది. ఆశి చోక్సీ, అంజుమ్ మోడ్గిల్ వ 15, 17 స్థానాలతో ముగించారు.



## హాజిల్‌వుడ్ ఫిట్.. అబాట్ ఔట్

ఈనెల 21 నుంచి మొదలుకాబోయే యాషెస్ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియాను గాయాలు వేధిస్తున్నాయి. వెన్నుగాయం కారణంగా పెర్త్ టెస్టుకు కెప్టెన్ పాట్ కమిన్స్ దూరమవగా తాజాగా మరో పేసర్ సీన్ అబాట్ కూడా గాయంతో ఫస్ట్ టెస్టుకు దూరమయ్యాడు. అయితే భారత్‌తో టీ20 సిరీస్ సందర్భంగా తొడ కండరాల సమస్యతో ఇబ్బందిపడ్డ జోష్ హాజిల్‌వుడ్ మాత్రం పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4 PM

## ఏం అందంరా బాబు

అందాల ముద్దుగుమ్మ జాన్వీకపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. అతిలోక సుందరి గారాలపట్టీగా సిల్వర్ స్క్రీన్ పై అడుగు పెట్టింది ఈ బ్యూటీ. ధడక్ సినిమాతో వెండితెరపై మొదటి సారిగా సందడి చేసి, ఫస్ట్ సినిమాతోనే సూపర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. తన గ్లామర్, నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచి, వరస సినిమాలతో దూసుకెళ్తుంది. ఇక దేవర సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.



### ప్రతి ఒక్కరి లైఫ్‌లో

# విజయ్ దేవరకొండ ఉండటం బ్లెస్సింగ్

రష్మిక మందన్నా నటించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం (నవంబర్ 11) సినిమా సక్సెస్ ఈవెంట్ నిర్వహించారు. టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ. 1674002,1673932,1673906,1673161'బయట ఉన్న భూమా, దుర్గ, అమ్మలు అందరికీ బిగ్ హగ్.. భూమా లైఫ్‌లో కొన్ని సంఘటనలు జరిగాయి. జరిగేటప్పుడు ఇది నా మిస్టేక్ అనిపించేది. ఈ స్క్రిప్ట్ చదివినపుడు అబ్బాయి అయ్యుండి అమ్మాయిల మనసు ఎలా తెలుసుకున్నారు అనిపించేది రాహుల్ గురించి. ఒక సైడ్‌లో ఆనందంగా ఉన్నా.. మరో సైడ్‌లో బాధ అనిపిస్తుంది.. ఇంత బాధ ఎలా బయటికి తీయొచ్చనేది నాకు అర్థం అవ్వట్లేదు. ఆడియన్స్‌కు థ్యాంక్యూ. ఫస్ట్ టైమ్ డైరెక్టర్‌కు సరెండర్ అయిపోయి నటించాను. దీక్షిత్ లాంటి అబ్బాయి అమ్మాయిలందరికీ కావాలి.. రాహుల్ థ్యాంక్యూ.. విజయ్ మొదట్నుంచీ నా లైఫ్ లో పార్ట్ అయ్యావ్.. ప్రతీ ఒక్కరి లైఫ్‌లో విజయ్ దేవరకొండ ఉండటం బ్లెస్సింగ్ లాంటిది' అని రష్మిక చెప్పుకొచ్చింది. అనంతరం విజయ్



దేవరకొండ మాట్లాడుతూ.. 'ఈ రోజే (నవంబర్ 12) మధ్యాహ్నం సినిమా చూసా.. చాలా చోట్ల కన్నీరు ఆపుకున్నా.. లోపల మనసు బరువెక్కిపోయింది.. ఈ మధ్య కాలంలో నేను చూసిన బెస్ట్ ఫిల్మ్స్‌లో ఇదొకటి. చాలా మంది స్టోరీస్ విన్న తర్వాత బాధ అనిపించింది. రిలేషన్ షిప్ అంటే ఫ్రెండ్ లాగా ఉండాలి.. లైఫ్ అంతా ఉండేలా ఉండాలి.. హై, లో లో మీతో కలిసి ఉండేలా ఉండాలి. నీ పార్ట్‌నర్ నిన్ను పట్టించుకోవట్లేదంటే రెస్పెక్ట్ చేయట్లేదని.. అప్పుడు మీరే నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి సినిమా ఈ నెంబర్స్ చేయడం చాలా ఇంపార్టెంట్. చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది ఈ చిత్రం. గర్ల్ ఫ్రెండ్ సినిమాకు పని చేసిన వాళ్లంతా లైఫ్‌లో ఓ పర్పస్ ఫుల్ ఫిల్ చేసారు. రాహుల్ రవీంద్రన్‌ను రష్మిక ఎంత రెస్పెక్ట్ చేస్తుందో నాకు తెలుసు. ఆయన గురించి నాకు చెప్పిన వాళ్లంతా ఎంతో గొప్పగా మాట్లాడారు. అందరూ లవ్ చేస్తారు రాహుల్‌ను. దీక్షిత్ చాలా మంచి పర్ఫార్మెన్స్ ఇచ్చావ్.. ఐ హేట్ యు అంటే నువ్వు గెలిచినట్లే. రష్మికను గీతా గోవిందం అప్పట్నుంచి చూస్తున్నా.. నిజంగా భూమా దేవియే.. సెట్ మీద అంతా హ్యాపీగా ఉండాలని చూస్తుంటుంది.. పక్క వాళ్ల హ్యాపీనెస్ కోసం చూస్తుంది. పీక్ కెరీర్‌లో ఇలాంటి స్క్రిప్ట్ సెలెక్ట్ చేసుకోవడం ఆమె ఏంటో చూపిస్తుంది. రష్మిక నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంటుంది నాకు. 'నన్ను ఎవడైనా గెలికితే రివర్స్‌లో వెళ్తా.. రష్మిక మాత్రం కైండ్‌గా ఉంటుంది.. తన పని తను చేసుకుంటుంది.. ఒకరోజు ప్రపంచం ఏంటో నన్ను చూస్తుంది అని నమ్ముతుంది.. అదే జరిగిందని నమ్ముతున్నా. అందరం తప్పులు చేస్తాం. నేను కూడా తప్పులు చేస్తాం. పార్ట్‌నర్‌ను ప్రొటెక్ట్ చేసుకోవాలి.. అది కంట్రోలింగ్ అవ్వొద్దు.. వాళ్ల డ్రీమ్స్, హ్యాపీ నెస్ ప్రొటెక్ట్ చేయాలి.. ఇద్దరూ కలిసి ఎదగాలి అనేదాంట్లో పొసెసివ్ ఉండాలి. చావు పుట్టుక తప్ప మిగిలిన దాంట్లో అన్నింట్లోనూ మనకు ఛాయిస్ ఉంటుంది.

# గ్లోబల్ లెవెల్లో చికిరి చికిరి మ్యానియా

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే పెద్ది. మంచి అంచనాలు ఉన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎగ్జైటెడ్ గా ఉన్నారు. ఈ ఉత్సాహం నడుమ మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి ఫస్ట్ సింగిల్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. అయితే ఒక్క మన దేశంలోనే కాకుండా గ్లోబల్ లెవెల్లో చాలా దేశాల నుంచే ఈ సాంగ్ రీల్స్ హుక్ స్టెప్ పై పడుతున్నాయి. వెస్ట్రన్ దేశాలు, జపాన్ ఇంకా నేపాల్ తదితర ప్రాంతాల నుంచి సోషల్ మీడియా ఫీడ్ లో రీల్స్ చికిరి చికిరి మ్యానియా తోనే కనిపిస్తున్నాయి. దీనితో ఈ సాంగ్ కి రీచ్ మాత్రం అదిరిపోయింది అని చెప్పాలి.



ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా వెంకట సతీష్ కిలారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది మార్చ్ 27న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో ఈ సినిమాని మేకర్స్ రిలీజ్ కి తీసుకొస్తున్నారు.



### దవాఖానలో రోగుల సెల్‌ఫోన్లు

# ఎత్తుకెళ్తున్న దొంగ

అనారోగ్యం బారినపడి దవాఖానల్లో చికిత్స పొందుతున్న రోగులను కూడా దొంగలు వదలడం లేదు. అంతా నిద్రపోతుండగా హాస్పిటల్‌లోని ఓ వార్డులోకి ప్రవేశించిన దుండగుడు చేసిన పనిచూసి అంతా విస్తుపోయారు. ముసుగు ధరించిన ఆ వ్యక్తి మెల్లగా రోగుల వద్దకు వెళ్లి మెల్లగా వారి ఫోన్లు ఎత్తుకెళ్లిన ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లా అరకులోయ ప్రభుత్వ దవాఖానలో ఈ నెల 10న జరిగింది. గత సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో హాస్పిటల్‌లో రోగులు అందరూ మంచి గాఢ నిద్రలో ఉన్న సమయంలో లోపలికి ఓ దుండగుడు ప్రవేశించాడు. ఓ వార్డులోకి చొరబడి.. అందులోని రోగుల మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లాడు. అయితే ఈ వ్యవహారం మొత్తం వార్డులో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయింది. దీంతో ఇతగాడి యవ్వారం బయటపడింది. ఫుటేజీ ఆధారంగా దొంగను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. అయితే హాస్పిల్‌లో దొంగలు హల్‌చల్ చేస్తుంటే సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతున్నది.

# విద్యుత్తు షాక్ తగిలి విద్యార్థికి గాయాలు

విద్యుత్తు షాక్ తగిలి పాఠశాల విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన వికారాబాద్‌లో బుధవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన ప్రకారం.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారం ప్రాథమిక పాఠశాల బయట ఎలాంటి రక్షణ కంచ లేకుండా 33 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ పాఠశాల ప్రహరీకి అనుకొని ఉంది. బుధవారం పాఠశాలలో మూడోతరగతి చదువుతున్న వంశీ మధ్యాహ్న భోజనం చేయడానికి వస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగిలింది. దీంతో చేతులు, కాళ్లు, తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు, స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ



చిన్నపిల్లలకు సంబంధించిన సదుపాయాలు లేకపోవడంతో స్థానిక ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం వికారాబాద్ ఆర్డీవో, తహసీల్దార్ ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు.




### గోదావరి కాలుష్యంపై

# హైకోర్టు ఆందోళన

గోదావరి జలాలు కలుషితం కావడంపై హైకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. మున్సిపాలిటీల నుంచి వచ్చే మురుగునీరుతోపాటు పరిశ్రమల నుంచి వెలువడుతున్న ఘన, రసాయన వ్యర్థాలు ఈ కాలుష్యానికి కారకాలని పేర్కొంది. వానకాలంలో ఘన వ్యర్థాలు నీటితోపాటు ప్రవహించి గోదావరిలో కలిసి కలుషితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలోని సమస్య మాత్రమే కాదని, గోదావరి పరీవాహక ప్రాంతమంతటా విస్తరించిందని పేర్కొంది. గోదావరి నది, దాని ఉప నదులు, వాగులు, కాలువలలోకి శుద్ధిచేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలను విడుదల చేయడాన్ని అరికట్టేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం దౌడేపల్లికి చెందిన ఆకుల సంపత్‌కుమార్ పిల్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. నది పరీవాహకం వెంట మురుగునీటి శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కాలుష్యనియంత్రణ మండలిని ఆదేశించాలని కోరారు. కాలుష్య నియంత్రణ మండలి తరఫు న్యాయవాది వాదిస్తూ.. గోదావరి కాలుష్య నియంత్రణకు తమ బోర్డు పరిశీలన చేస్తున్నదని చెప్పారు. ఎన్జీటీలో పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచిస్తూ.. పిల్‌పై విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించింది.



# చున్నీ కాంట్రవర్సీపై ఎస్ కె ఎన్ క్లాస్!

లేటెస్ట్ గా రిలీజ్ అయ్యిన హిట్ చిత్రమే ది గర్ల్ ఫ్రెండ్. రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా తన కెరీర్ లో మరో మంచి హిట్ గా నిలిచింది. మరి ఈ సినిమా సక్సెస్ ని చిత్ర యూనిట్ ఎంజాయ్ చేస్తుండగా లేటెస్ట్ గా ఓ క్లిప్ సోషల్ మీడియాలో సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. సినిమా చూసాక ఓ అమ్మాయి తన చున్నీ తీయడం పలు అభిప్రాయాలకి దారి తీసింది. అయితే ఇది ఎక్కువగా ట్రోల్స్ వైపే వెళ్లడంతో ప్రముఖ నిర్మాత, ఎస్ కె ఎన్ దీనిపై స్పందించడం జరిగింది. ఈ సినిమా చేసింది మీలో భయాన్ని పోగొట్టాలని కానీ చున్నీలు తీసేయడానికి కాదని, ఈ సినిమాలో ఇచ్చిన మెసేజ్ భయాన్ని పోగొట్టాలని మాత్రమే అని క్లాస్ తీసుకున్నట్టు అయ్యింది. దీనితో ఆ కాంట్రవర్సీకి ఒక చక్కటి ఎండింగ్ నే తాను అందించారు అని చెప్పవచ్చు.

# అఖండ 2 లో పాటలు తక్కువ?

నందమూరి బార్న్ కింగ్ బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం అఖండ 2 తాండవం కోసం అందరికీ తెలిసిందే. మంచి అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా నుంచి అభిమానులు ఇప్పుడు ఫస్ట్ సింగిల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా ఆల్బమ్ లో తక్కువ పాటలే ఉన్నాయా అంటే అవుననే అనిపిస్తుంది. ఇంకా సినిమా రిలీజ్ కి సగం రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మొదటి సాంగ్ వస్తుంది. సో మిగతా ఎన్ని పాటలు ఉన్నా ఈ సగం రోజుల్లోనే రావాల్సి ఉంది. సో బహుశా ఆల్బమ్ లో తక్కువ పాటలే ఉండి ఉండాలని చెప్పాలి. ఒకవేళ ఎక్కువ ఉంటే అవన్నీ ఇక ఏదో సమయం లేక అరకొరగా విడుదల చేసుకున్నట్టే అవుతుంది. గత సినిమాకు మాత్రం ఇలా జరగలేదు. కానీ ఈ సినిమా విషయంలో జాప్యం బాగా నెలకొంది అని అభిమానులు భావిస్తున్నారు. ఇక ఈ




సినిమాకి సంగీతం థమన్ అందిస్తున్నాడు. అలాగే 14 రీల్ ప్లస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.